జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం | 07 | జూలై | 2025 | పేజీలు: 10

## సేవా దృక్పథంతో ఆసుపత్రి ప్రారంభించడం
# అభినందనీయం



2

## అణగారిన వర్గాల గొంతుక
# "బాబు జగ్జీవన్ రామ్"
## చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి
## ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



**చేవెళ్ల, జూలై 06(ప్రజా జ్యోతి):** అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి పురస్కరించుకొని చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... అణగారిన వర్గాల అభివృద్ధి కోసం బాబు జగ్జీవన్ రామ్ ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. బాబు జగ్జీవన్‌రామ్ సమాజమార్పు కోసం, కుల రహిత సమాజ నిర్మాణం కోసం పరితపించిన గొప్ప మహనీయుడన్నారు. 50 ఏళ్ల పాటు నిరంత రాయంగా పార్లమెంటు సభ్యుడిగా ప్రపంచ రికార్డు సాధించారని అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ నడిచిన బాట, అనుసరించిన ఆదర్శాలు, చూపిన సంస్కరణ మార్గాలను గుర్తుచేసుకుంటూ, ఆయన జీవితాన్ని నేటి యువత ..మిగతా 2లో





## అంటరానితనాన్ని రూపుమాపిన మహనీయుడు
# బాబు జగ్జీవన్ రామ్
## హిందు ముస్లింల మతసామరస్యానికి ప్రతీక మొహర్రం



**తిరుమలగిరి జులై 6 (ప్రజాజ్యోతి):** అణగారిన వర్గాల కోసం అహర్నిశలు కృషి చేసి,అంటరానితనాన్ని రూపుమాపిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఓల్డ్ బోయినపల్లిలో ఎమ్మెల్యే ఆయన ..మిగతా 2లో



## అణగారిన వర్గాల ఆశాజ్యోతి
# బాబు జగ్జీవన్ రామ్..
## బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్

**తిరుమలగిరి జూలై 6 (ప్రజాజ్యోతి):** అణగారిన వర్గాల అభ్యున్నతికి కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.భారత మాజీ ఉప ప్రధాని,స్వాతంత్ర్య సమరయోధుడు ..మిగతా 2లో

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్



**మొదటి పేజీ తరువాయి...**

బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి సందర్భంగా ఎస్సీ హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో బన్సీలాల్ పేట డివిజన్ లోని జబ్బార్ కాంప్లెక్స్ వద్ద గల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఒక రాజకీయ నాయకుడిగానే కాకుండా సంఘ సంస్కర్తగా,కార్మిక నాయకుడిగా,వెనుకబడిన వర్గాల ప్రజల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. నేటి తరం నాయకులు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని పేద,మధ్యతరగతి ప్రజల అభివృద్ధికి ఆయన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కురుమ హేమలత,ఎస్సీ హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దొమ్మటి సుదర్శన్,బిఆర్ఎస్ నాయకులు లక్ష్మీపతి,శాంతి కుమార్,సంఘం నాయకులు విజయబాబు, మహేందర్, అశోక్,కృష్ణ,గోవర్ధన్,నాయకులు కుమార్ యాదవ్, నాగలక్ష్మి,మురళి కృష్ణ,జనార్ధన్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంటరానితనాన్ని రూపుమాపిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్



**మొదటి పేజీ తరువాయి...**

విగ్రహానికి పూలు మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు నాటి కాలంలో బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని,మాజీ ప్రధానిగా సంఘ సంస్కర్తగా అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి,సామాజిక న్యాయానికై అహర్నిశలు కృషి చేసిన మహనీయులు ఆయన అని అన్నారు. అనంతరం మొహర్రం సందర్భంగా బోయినపల్లి లోని ఎమ్మెల్యే ముస్లిం సోదరులతో కలిసి మొహరం వేడుకల్లో పాల్గొన్నారు. జల్సా యాదే ఉసేని మొహర్రం సందర్భంగా ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన 200లీటర్ల పాల జ్యూస్,500మంది పిల్లలకు భోజనాలు పంపిణీ చేసారు. మొహర్రం పండుగ హిందు ముస్లిం ల స్నేహభావాలకు ప్రతీక అని అన్నారు. అనంతరం మార్కోజ్ ఆహే సున్నాథ్ బర్కతే రజా భూమి పూజ చేసారు. ఆ అల్లా దయతో అందరు ఆయురారోగ్యాలతో,వారు అనుకున్న లక్ష్యాలను చేరుకుని సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్,నాయకులు నరేందర్ గౌడ్,మక్కల నర్సింగ్ రావు,కర్రే జంగయ్య,అల్లాపూర్ గౌస్,డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్,జనరల్ సెక్రెటరీ హరినాథ్, నస్రిన్, సలీం, వసీం, వాజిద్,అజీమ్,ఖదీర్,జాకీర్,ఆరిఫ్,జమీర్,ఇర్ఫాన్,బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.





# అణగారిన వర్గాల గొంతుక "బాబు జగ్జీవన్ రామ్"

**మొదటి పేజీ తరువాయి...**

ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

**శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగిద్దాం**

జనసంఘ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగిద్దామని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం పిలుపునిచ్చారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాన చౌరస్తాలో ఆయన చిత్రపటానికి బిజెపి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి, భారత ఉప ప్రధాని అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రావ్ వర్ధంతి సందర్భంగా చేవెళ్ల పోలీస్ స్టేషన్ లో మొక్కలు నాటారు. ఏకలవ్య జయంతి సందర్భంగా ఏకలవిని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. దేశంలో ఒకే పౌరసత్వం కాశ్మీర్ కు అవరోధంగా



ఉన్న ఆర్టికల్ 370 రద్దు కోసం శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఎంతో కృషి చేశారన్నారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ సిద్ధాంతాలను అనుసరించి బిజెపి పార్టీ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్, ఎస్సై శిరీష, రాష్ట్ర నాయకులు ప్రభాకర్ రెడ్డి, ధార్మిక పరిషత్ రాష్ట్ర నాయకులు కేశపల్లి వెంకట్ రాంరెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, కుంచం శ్రీనివాస్, యువ నేత డాక్టర్ వైభవ్ రెడ్డి, కృష్ణ గౌడ్, శర్వా లింగం, పత్తి సత్యనారాయణ, కృష్ణమోహన్, ఇంద్రసేనారెడ్డి, అభిలాష్ రెడ్డి, గుడిపల్లి మధుసూదన్ రెడ్డి, అశోక్, వెంకటేష్, ప్రశాంత్ రెడ్డి, విఠలయ్య, నాగరాజు, ధనుష్ రెడ్డి, ప్రకాష్, బర్ల కృష్ణ, సందీప్, శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, అభిషేక్ రెడ్డి, నాగరాజు,పిసరి శ్రీకాంత్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, గోవర్ధన్, పలుగుట్ట బాలయ్య, చందీప శ్రీనివాస్ వడ్డే గణేష్ కేసారం మహేందర్, పాగా వెంకటేష్, మహేశ్వర్ రెడ్డి, శివ ప్రకాష్, కరికే శ్రీనివాస్, రవి ఉమా శంకర్ రెడ్డి కర్ణాకర్ గౌడ్ చాకలి శ్రీనివాస్, దామోదర్ విష్ణువర్ధన్ రెడ్డి మనీష్ శివ, వంశీ, రమేష్ రెడ్డి, మహేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సేవా దృక్పథంతో ఆసుపత్రి ప్రారంభించడం అభినందనీయం

**తిరుమలగిరి జూలై 6 (ప్రజాజ్యోతి):** పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించడానికి ఆసుపత్రి ప్రారంభించడం అభినందనీయం అని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. బోయినపల్లిలో డాక్టర్ శశాంక్ నేతృత్వంలో స్థాపించిన ఆర్య ఆసుపత్రిని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఏలాంటి లాభాపేక్ష లేకుండా పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించడానికి ఈ ఆసుపత్రిని ప్రారంభించినట్లు తెలిసిందని వారి సేవా దృక్పథానికి తాను ఎంతో సంతోషించినట్లు తెలిపారు. పేద ప్రజలు చిన్న వైద్యం అవసరం అవసరమైతే చాలు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చుకుని పెద్ద పెద్ద కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి లక్షల రూపాయలు నష్టపోతుంటారని,అలాంటి వారు నష్టపోకుండా ఉండేందుకే అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో కార్పొరేట్ వైద్యం అందించడానికి ఆసుపత్రి యాజమాన్యం సేవలు అందించడానికి ముందుకు రావడం అభినందనీయమని





అన్నారు. ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడానికి అన్నిరకాల పరికరాలతో పాటు పేదలకు వారికి అందుబాటు ధరలలోనే సేవలు అందిస్తున్నారని అభినందించారు. అంతేకాకుండా ఈ ఆసుపత్రి ఏర్పాటు వలన కనీసం 30మందికి నిరుద్యోగ సమస్య తీర్చిన వారమవుతామని వారు ఆసుపత్రి సేవలు అందించడం వారి గొప్ప ఔన్నత్యానికి నిదర్శనం అన్నారు. బోయినపల్లి ప్రాంతంలోని బస్తీలలో ఎంతో మంది పేదలు,మధ్యతరగతి ప్రజలు జీవిస్తుంటారని అలాంటి వారికి మెరుగైన వైద్య సేవలు అందించడానికే ఈ ఆసుపత్రి నెలకొల్పినట్లు ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన్న ప్రతాప్,6వ వార్డు మాజీ సభ్యులు పాండు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల కోసం బాబు జగ్జీవన్ రాం

# సేవలు చిరస్మరనీయం

**తిరుమలగిరి జులై 6 (ప్రజాజ్యోతి)** అనగారిన వర్గాల ఆశాజ్యోతి,దళితులు,అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు.సంఘ సంస్కర్త ప్రముఖ స్వాత్యంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా చిన్నతోకట్టలోని ఆయన విగ్రహానికి జంపన ప్రతాప్,ముప్పిడి మధుకర్ తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అంటరాని తనాన్ని రూపుమాపి, మనుషులు అందరు సమానమే అని సమానత్వం కోసం,అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. హిందువులు ఏకాదశి పర్వదినాన్ని ఉపవాసంతో భక్తి శ్రద్దలతో విష్ణుమూర్తిని పూజిస్తారని ప్రతాప్ అన్నారు.ఆదివారం తొలి ఏకాదశి పురస్కరించుకొని సికింద్రాబాద్ లోని పాండురంగ విఠలేశ్వర స్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేసారు.ఈ సందర్బంగా ఆలయ కమిటీ ఛైర్మెన్ గౌరీశంకర్ ఆయనను శాలువతో ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతు భక్తులు భక్తిశ్రద్దలతో విష్ణుమూర్తిని



పూజిస్తే పాపాలు తొలగిపోతాయని అన్నారు.అదేవిధంగా మొహర్రం సందర్భంగా న్యూ బోయినపల్లిలోని దర్గ హాజ్రాత్ సాయిాద్ మిస్కిన్ షా దర్గా సమీపంలో,3వ వార్డు ఈదగా అంబేద్కర్ నగర్ లో మిల్క్ షర్బత్ పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు.మొహర్రం హిందు,ముస్లీమ్ ల మత సమరస్యానికి ప్రతీక అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్ యాదవ్,శేఖర్ ముదిరాజ్,సీతారామ్,క్రాంతి,పరమేష్,దర్గా చోటు షకీబ్ హుస్సేన్,అడ్వకేట్ సులేమాన్,ముక్తార్,ఫజల్,నదీం, అలీం,దాల్ రాజు,ఇల్లందుల శంకర్, సాబీర్,అస్ఘర్,ప్రశాంత్,సన్నీ, డబ్బెట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన నిరీక్షణ.. ఎమ్మార్వో చొరవతో కేజీబీవీలో బోర్

### హర్షం వ్యక్తం చేసిన విద్యార్థినిలు

**చేవెళ్ల జూలై 04 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినిలు నీటి కోసం నాన్న ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేతా రెడ్డి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రజా ప్రతి





నిధుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం శూన్యం. కేజీబీవీకి 10 సంవత్సరాల నుంచి రోజు మూడు నుంచి నాలుగు ట్యాంకర్లు నీళ్లు పోసుకోవడం ట్యాంకర్లు సరైన సమయానికి రాకపోవడంతో విద్యార్థినిలు ఇబ్బందులకు గురి అయ్యారు. ఇటీవల కాలంలో కేజీబీవీ పాఠశాలను చేవెళ్ల ఎమ్మార్వో కృష్ణయ్య సందర్శించారు. నీటి సమస్య గురించి ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మార్వో రెండు రోజుల్లో బోరు వేయిస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం కేజీబీవీలో బోర్ వేయించారు. పదేళ్ల నిరీక్షణకు చొరవ చూపిన ఎమ్మార్వో కు విద్యార్థినిలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

### మొక్కలు నాటిన బిజెపి నాయకులు

**యాచారం, జూలై 06 (ప్రజాజ్యోతి):** డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి ని పురస్కరించు కొని యాచారం మండల కేంద్రం లో బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో ముఖర్జీ చిత్రపటానికి నివాళులు అర్పించి అనంతరం మొక్కలు నాటారు. రాష్ట్ర కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్ మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ఆలోచన విధానాలు నేడు ప్రధాని నరేంద్ర మోడీ అవలంబిస్తున్నారనీ అన్నారు. దేశంలో ఒకే విధానం, ఒకే చట్టం ఒకే ప్రధాని ఉండాలని అనే ఆలోచన డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జిది అని ఆయన ప్రతిపాదించిన సిద్ధాంతం నేడు నరేంద్ర మోడీ నాయకత్వంలో అన్ని రాష్ట్రాలలో బలంగా ఉందన్నారు.



కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి జంగయ్య గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగికర్ రమేష్, బిజెపి మాజి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్,మండల ప్రధాన కార్యదర్శి నడుకుడి కృష్ణ,ఉపాధ్యక్షులు నారిమల్ల రమేష్ బీజేవైఎం మండల అధ్యక్షులు బూత రాజు నాగరాజు, విరబొమ్మల శ్రీనివాస్ గుప్త, తదితరులు పాల్గొన్నారు.

## సబ్జీమండి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జగదాంబికా గోల్కొండ ఎల్లమ్మ 51వ వార్షిక బోనాల మహోత్సవం



**శేరిలింగంపల్లి, జూలై 06 (ప్రజాజ్యోతి):** శ్రీశ్రీశ్రీ జగదాంబికా గోల్కొండ ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు గత 51 సంవత్సరాలుగా సబ్జీమండి గంగపుత్ర సంఘం గోల్కొండ ఎల్లమ్మ బోనాల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం 51 వ వార్షిక బోనాల వేడుకలను పురస్కరించుకొని ఘనంగా అమ్మవారికి తొట్టెలా మరియు బోనం సమర్పించారు న్యూ గంగానగర్లోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవాలయం నుండి అమ్మవారికి భారీ తొట్టెల ప్రారంభమై సబ్జీమండి లోని మాత మహంకాళి దేవాలయం చేరుకుని అక్కడినుండి అమ్మవారికి బోనం మరియు తొట్టెల భారీ ఊరేగింపుగా పోతరాజుల విన్యాసాలు మరియు ప్రత్యేక వేషధారణలతో అసంఖ్యాక భక్తజన సందోహాలతో శ్రీశ్రీశ్రీ గోల్కొండ ఎల్లమ్మ వారి ఆలయానికి చేరుకుని అమ్మవారికి తొట్టెలా మరియు బోనం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు దోర్తుల శ్రీనివాస్ గారు ప్రధాన కార్యదర్శి ఆనందేశి వేణుబాబు శ్రీశ్రీశ్రీ జగదాంబికా గోల్కొండ ఎల్లమ్మ బోనాల ఉత్సవ కమిటీ అధ్యక్షులు కట్ట శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి మామిడి సురేష్ మంగలి పల్లి బాల నరసింహా ముఖ్య అతిధులు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ గంగపుత్ర గంగపుత్ర సంఘం ప్రణాధికారులు శ్రీ శ్రీ నల్ల పోచమ్మ మరియు మాత మహంకాళి దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక మొహర్రం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, జూలై 06 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోని ఆదర్శ్ నగర్ మెయిన్ రోడ్డు వద్ద మొహర్రం పండుగను పురస్కరించుకుని కుల మతాలకు అతీతంగా అందరికీ షేర్బత్ పంపిణి చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హిందూ ముస్లింల మత సామరస్యానికి ప్రతీకగా జరుపుకునే పండుగ మొహర్రం అని అన్నారు.ఈ పవిత్ర దినం అందరికీ సుఖ సంతోషాలు అందించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముసలయ్య, దస్తగిరి, రమేష్, జగదీశ్, ఖాజా, గండయ్య, రాములు, అబ్దుల్ ఘని, వెంకటేష్, సత్య, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖర్జీ సేవలు చిరస్మరణీయం

**మాధవరం కాంతారావు**



**కూకట్ పల్లి, జులై 06 (ప్రజా జ్యోతి) :** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు భాజపా కార్యాలయంలో ఆపార్టీ కన్వీనర్ శ్రీకర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా భారతీయ జనతా పార్టీ కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జ్ మాధవరం కాంతారావు హాజరై ఆ మహనీయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ ప్రముఖ భారతీయ రాజకీయ నాయకుడు, న్యాయవాది, విద్యావేత్త డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ 1901 జూలై 6న జన్మించారు. ఆయన భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులలో ఒకరు. భారతదేశ స్వాతంత్ర్యం పోరాటం కోసం వివిధ రాజకీయ పార్టీలు, వివిధ భావజాలాలున్నవారంతా కాంగ్రెస్ గొడుగు కిందికి వచ్చి పోరాటం చేశారు. కానీ స్వాతంత్ర్యం తరువాత దేశంలో రాజకీయ శూన్యతను భర్తీ చేయడానికి కాంగ్రెస్ పార్టీకి ప్రత్యమ్నాయం కావాలనే చర్చ దేశవ్యాప్తంగా మొదలైంది. సాంస్కృతిక జాతీయవాదం, జాతీయ సమైక్యత రాజకీయ భావజాలం కోసం భారతదేశం ఆసక్తిగా చూస్తోంది. చివరికి ఆయనతోనే జనసంఘ్ ఏర్పడటానికి దారితీసింది. ఒకే దేశం ఒకే జండా నినాదంతో అఖండ భారతావని కోసం నినదించిన భరతమాత ముద్దుబిడ్డ, జన్ సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు ముఖర్జీ త్యాగాలు దేశం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాన్ని ప్రధాని మోదీ 370 ఆర్టికల్‌ను రద్దు చేసి పూర్తిచేశాడని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సోషల్ మీడియా సందీప్ మిశ్రా, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్, బాలానగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు జి ఆర్ రమేష్, రవికుమార్, బాల్ నారాయణ, జగదీశ్ చారి, మల్లేష్, ఉదయ్ కుమార్, అశోక్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బోయినపల్లిలో ఘనంగా జగ్జీవన్ రామ్‌కు నివాళ్లు ..


**విగ్రహానికి నివాళ్లు అర్పించిన జంపన ప్రతాప్, ముప్పిడి మధుకర్**



**సికింద్రాబాద్ / కంటోన్మెంట్ జులై 6 .(ప్రజా జ్యోతి):** సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప రాజకీయవేత్త బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను బోయినపల్లి లో ఘనంగా జరిగాయి,జగ్జీవన్ రామ్ జీవిత ఆశయాలను ఆదర్శంగా తీసుకొని యువత సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు , కేబుల్ ఆపరేటర్ అసోసియేషన్ ప్రసిడెంట్ మూపిడి మధుకర్ అన్నారు ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమానికి హాజరైన కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ , తో కలిసి ముప్పిడి మధుకర్ బోయినపల్లి లో ని నక్క బస్తి లో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలు మాలా వేసి నివాళ్లు అర్పించారు ఈ కార్యక్రమం లో లక్ష్మణ్ , భిక్షపతి .రాజు శ్రీనివాస్ , బాబు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి పూజలు

**భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు**



**చేవెళ్ల జూలై 06(ప్రజా జ్యోతి):** తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు పోటెత్తారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి అర్చకులు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి తొలి ఏకాదశి పురస్కరించుకొని భక్తులు స్వామివారిని పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. మండల పరిధిలోని గ్రామాలలో రైతులు తొలి ఏకాదశి పండుగను జరుపుకొని గ్రామ దేవతలను పూజించి నైవేద్యాలు సమర్పించారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

**సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ దండు ఇస్తారి**

**కేబి దొడ్డి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి పనులు ప్రారంభించిన మాజీ సర్పంచ్ దండు ఇస్తారి**



**రాజేంద్రనగర్, జూలై 06 (ప్రజా జ్యోతి):** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ దండు ఇస్తారి పేర్కొన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం సుల్తాన్ పల్లి గ్రామపంచాయతీ పరిధి అనుబంధ గ్రామం కేబి దొడ్డిలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో గ్రామానికి చెందిన బైండ్ల లక్ష్మి మంజూరైన ఇందిరమ్మ ఇంటి పనులను ఆదివారం ప్రారంభించిన మాజీ సర్పంచ్ దండు ఇస్తారి.

ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇంటి పథకాన్ని తీసుకువచ్చారన్నారు. ఈ పథకం ద్వారా మంజూరైన ప్రతి ఒక్కరు నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చే ఐదు లక్షల నిధులు నిర్మాణం చేస్తుండగా విడతల వారీగా వస్తాయన్నారు. ఇంకా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు రాని వాళ్ళు నిరాశ పడుద్దని విడతని వారిగా అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయన్నారు.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో మరిన్ని ఇందిరమ్మ ఇండ్లను తీసుకువచ్చి గ్రామంలో రానివారికి అందే విధంగా కృషి చేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్ గౌడ్, మల్లికార్జున్, రాజు గౌడ్, చందు, హర్షిత్, నవీన్, కుమార్ ,సురేష్, యాదయ్య,

## ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బ్రహ్మయ్య,**

**మండల కన్వీనర్ చందునాయక్**

**దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి**

**జనరల్ బాడీ సమావేశం, కరపత్రాల విడుదల**



**యాచారం, జూలై 6 (ప్రజాజ్యోతి):** జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రభుత్వాల కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను కార్మికులు, కర్షకులు ప్రతిఘటించేందుకు సిద్ధంగా ఉండాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య, మండల కన్వీనర్ చందునాయక్ అన్నారు. ఆదివారం మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నేపథ్యంలో యాచారంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించి కరపత్రాలను విడుదల చేశారు. బ్రహ్మయ్య చందు నాయక్ మాట్లాడారు. దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ అమలు చేయాలని మోడీ ప్రభుత్వం తహతహలాడుతుందని అన్నారు. మరోపక్క జాతి సంపదను, సహజ వనరులను, ప్రభుత్వరంగ సంస్థల వాటాలను బడా బాబులకు, కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతుందని అన్నారు. ఇబ్బడి ముబ్బడిగా నిత్యవసర వస్తువుల ధరలతో పేదలపై భారాలు మోపి సామాన్య ప్రజల నడ్డి విరుస్తోందని అన్నారు. కార్మికులు 10 గంటలు పని చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం జీవోను జారీ చేసిందని వెంటనే జీవోను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ స్కీమ్లో పనిచేస్తున్న కార్మికులందరికీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, కార్మికులకు ఉరి తాళ్ళుగా మారే నాలుగు లేబర్ కోట్లను రద్దు చేయాలని కోరారు. సమ్మెలో కర్షక, కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప నాయకుడు బాబు జగ్జీవన్ రామ్

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### రాజేంద్రనగర్ లోని ఆరంగర్ లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు





**రాజేంద్రనగర్, జూలై 06 (ప్రజా జ్యోతి)** సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ఆరంగర్ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్, జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ అంటరానితనం కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శమని ఆయన ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. దేశం మొట్టమొదటి కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి నలభై సంవత్సరాలకు పైగా వివిధ శాఖలు నిర్వహించి కేంద్ర మంత్రిగా దేశ ఉప ప్రధానిగా ఆయన సేవలు ఎన్నటికీ మరువలేని అన్నారు. పేదరికం నిరక్షరాస్యత అధికంగా ఉన్న దళిత వర్గాల్లో చైతన్యం నింపి వారి హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రమన్నారు. ఇలాంటి మహానుభావులు చేసిన సేవలను ఎప్పటికీ మరువో కూడదని నేటి తరానికి బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ సర్కిల్ మహనీయుల జయంతి కమిటీ అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం, యాదయ్య, పలుగుచెరువు మహేష్, ధనుంజయ్, బాబురావు, రాజ్ కుమార్, మహేష్, చంద్రశేఖర్, జనార్ధన్, సుమన్, చిరంజీవి, శ్రీనివాస్, రవికుమార్, నర్సింగ్ రావు, రమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని ఇంజనీరింగ్ పూర్తి చేయడానికి ఆర్థిక సాయం అందించిన మిరియాల ప్రీతం




**శేరిలింగంపల్లి, జూలై 06 (ప్రజాజ్యోతి):** పి ఎస్ ఎస్ వెల్ఫేర్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సిల్వర్ ఓక్స్ స్కూల్ బాచుపల్లి లో నిర్వహించిన 23వ వార్షికోత్సవ సంబరాలకు హాజరైన మిరియాల రాఘవరావు, మిరియాల ప్రీతం పి ఎస్ ఎస్ ట్రస్ట్ సభ్యులను వాళ్ళ యొక్క పనితీరును మెచ్చుకుని ప్రశంసించడం జరిగింది. ఈ సందర్భంగా ఒక మహిళా విద్యార్థి ఇంజనీరింగ్ పూర్తి చేయడానికి 1,25,000 కాలేజ్ ఫీజు చెక్కు ద్వారా సమస్త చైర్మన్ అయినా పి శ్రీనివాస్ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కె నాగేశ్వర్, టర్బో మధు, పరదేశి నాయుడు, సాయి, పి ఎస్ ఎస్ ట్రస్ట్ సభ్యులు విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## యువత విద్యతోపాటు క్రీడారంగంలో రాణించాలి

### పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



**కూకట్ పల్లి, జులై 06 (ప్రజా జ్యోతి) :** యువత విధితో పాటు క్రీడారంగంలో కూడా రాణించి భారతదేశానికి వన్నె తీసుకురావాలని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి యువతకు ఆదివారం క్రీడా సామాగ్రిని అందజేశారు. అనంతరం జనంపల్లి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు క్రీడలు ఎంతో ముఖ్యమని వారి అవసరాలకు క్రీడా సామాగ్రి ఎమ్మెల్యే ఇవ్వటం చాలా సంతోషకరంగా ఉందని, ఎమ్మెల్యే కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సూర్యనారాయణ, శ్రీధర్, లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు, జి ప్రసాద్, యూత్ కమిటీ సభ్యులు భార్గవ్, నందు, రిత్విక్, సాయి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా తొలి ఏకాదశి పర్వదిన వేడుకలు

### ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు



**కూకట్ పల్లి, జులై 06 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని ఆంజనేయ నగర్ లో గల శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీవారిని వేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ ప్రభాకర్ గౌడ్, ఆంజనేయ నగర్ కాలనీ అధ్యక్షుడు మున్నా, ఆలయ చైర్మన్ పాండు గౌడ్, కృష్ణం రాజు, భాస్కర్ రావు, సుశీల్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గం చెరువు గ్రామంలో ఘనంగా మొహరం వేడుకలు

**మోమిన్ పేట్ జులై 6 ప్రజా జ్యోతి** మోమిన్ పెట్ మండల్ పరిధిలో దుర్గం చెరువు గ్రామంలో పీర్ల పండుగ ఎంతో సంతోషంగా గ్రామస్తులు ఆటపాటలతో సంతోషపరిచారు గ్రామ మహిళలు గ్రామ పెద్దలు ఆటపాటలతో మౌలాలిని సంతోషపరిచారు దుర్గం చెరువు గ్రామంలో ప్రతి సంవత్సరం ఎంతో సంతోషంగా పండగ జరుపుకుంటామని కులమత బేధాలు లేకుండా ఐక్యత కలిగి ఒకరి పట్ల ఒకరు విశ్వాసంతో పీర్ల పండుగను సంతోషాగ గ్రామస్తులు పాటలు పాడుతూ ఆటలాడుతూ ఎంతో సంతోషంగా జరిపారని ముస్లిం పెద్దలు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు ముస్లిం పెద్దలు సదర్ షరీఫ్. మైతాపు . మైబు. గోరె సాబ్. ముస్లిం పెద్దలు గ్రామ పెద్దలు హరిశంకర్ మాజీ సర్పంచ్ వేమారెడ్డి మాజీ సర్పంచ్ కొండకర్ల మల్లయ్య మైనార్టీ వార్డు నెంబర్ మైబు శ్రీనివాస్ గౌడ్ వెంకటేశం గౌడ్ దుర్గం చెరువు వెల్చాల్ మాజీ ఎంపిటిసి కుషల్ కుమార్ వివిధ నాయకులు ప్రతి ఒక్కరు సంతోషం పరిచారు పీర్ల పండుగను ఎంతో సంతోషంగా పండగ చేయడం వలన మౌలాలి దేవుడు మన గ్రామంలో సరైన సమయానికి వర్షాలు కుర్షిమంచిగ పంటలు







పండాలని మౌలాలి దేవుడిని గ్రామం ప్రజలందరూ వేడుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పోలీస్ బంధ బస్సుల చేత ఇబ్బందులు కలగకుండా గ్రామ అంతా సంతోషంగా ఆటపాటలు ఆడుకోవడం జరిగింది

## వైభవంగా నగర సంకీర్తన



**చేవెళ్ల జూలై 06(ప్రజా జ్యోతి):** చేవెళ్ల పట్టణంలో ఆషాడ శుద్ధ ఏకాదశి సందర్భంగా భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. చేవెళ్ల ఆంజనేయస్వామి ఆలయం నుండి నగర సంకీర్తన కార్యక్రమం ప్రారంభమై చేవెళ్ల పురవీధుల గుండా తిరుగుతూ హనుమాన్ చాలీసా పాటిస్తూ శ్రీరామ జయరామ జయ జయ రామ అని భక్తి గీతాలు ఆలకిస్తూ భక్తిశ్రద్ధలతో తిరిగి హనుమాన్ ఆలయం వరకు ర్యాలీ నిర్వహించి నగర సంకీర్తనను ముగించారు. భక్తి గీతాలతో జైశ్రీరామ్ నినాదాలు మార్మోగాయి. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాబు జగజీవన్ రామ్ పేద ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయం

**టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్**



కూకట్ పల్లి, జులై 06 (ప్రజా జ్యోతి) : దేశ ఉప ప్రధానిగా బాబు జగజీవన్ రామ్ పేద ప్రజలకు చేసిన సేవలు కొనియాడదగ్గవని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. 38వ వర్ధంతి సందర్భంగా ఆదివారం బాలానగర్ చౌరస్తాలో ఉన్న ఆయన విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు స్థాయి నుంచి దేశ అత్యున్నత స్థాయికి ఎదిగిన జగజీవన్ రామ్ జీవితం నేటి యువతకు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, శ్రీకాంత్ పటేల్, శివకుమార్ గౌడ్, మధు గౌడ్, యుగేందర్ ,ప్రసన్న కుమార్, రామ్మోహన్ రావు, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోలింగ్ పోలీసులపై కారుతో దాడి

**నిందితుడిపై హత్యాయత్నం కేసు నమోదు...**



తిరుమలగిరి జులై 6 (ప్రజాజ్యోతి) బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మిలిటరీ డైరీ ఫార్మ్ రోడ్ లో శనివారం అర్ధరాత్రి గస్తీ నిర్వహిస్తున్న చంటి,ప్రవీణ్ అనే కానిస్టేబుల్ లను గుర్తుతెలియని ఓ కారు డ్రైవర్ బలంగా ఢీ కొట్టి వెళ్లాడు.గస్తీ నిర్వహిస్తున్న సమయంలో గుర్తుతెలియని ఓ కారు రాత్రివేళ రోడ్డు పక్కన నిలిపి ఉంచడంతో అనుమానం వచ్చిన కానిస్టేబుల్ లు తనిఖీలు చేయడానికి ప్రయత్నించే లోపు కానిస్టేబుల్ ల ద్విచక్ర వాహనాన్ని ఆ కారు డ్రైవర్ బలంగా ఢీ కొట్టి పారిపోయాడు.ఈ ఘటనలో ప్రవీణ్ కు కాలు విరిగిపోయి తీవ్ర గాయాలు కాగా,చంటికి సైతం గాయాలయ్యాయి.గాయాల పాలైన సిబ్బంది ఫిర్యాదు మేరకు ఆ కారు డ్రైవర్ పై హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు బేగంపేట ఏసిపి గోపాల కృష్ణమూర్తి తెలిపారు.బోయినపల్లి పోలీసులు సిసి కెమెరాలు ఆధారంగా కారును,ఆ నిందితుడిని గాలిస్తున్నారు.విధుల్లో భాగంగా గాయాలపాలై కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ లను ఆదివారం ఏసిపి పరామర్శించి,వైద్యులను వారి ఆరోగ్య పరిస్థితి వివరాలు అడిగి తెలుసుకున్నారు.త్వరలోనే కారును గుర్తించి నిందితుడిని పట్టుకుంటామని ఏసిపి పేర్కొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

**బండ్లగూడ జాగిర్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శివరామి రెడ్డి**

**బండ్లగూడ జాగిర్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం**

**1500 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు, పలు సూచనలు చేసిన డాక్టర్లు**




రాజేంద్రనగర్, జూలై 06 (ప్రజా జ్యోతి) ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని బండ్లగూడ జాగిర్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శివరామి రెడ్డి పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బండ్లగూడ జాగిర్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మార్క్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఆదివారం అభ్యుదయ నగర్ పంచతంత్ర పార్కులో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి దాదాపు 1500 మందికి ఉచితంగా బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి ఆరోగ్య జాగ్రత్తలపై డాక్టర్లు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉరుకుల పరుకుల బిజీ జీవితంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై అశ్రద్ధ చేయడం వల్ల అనేక రోగాల బారిన పడుతున్నారన్నారు. మనం బాగుంటేనే జీవితంలో ఏదైనా సాధించగలమని మనం బాగుంటేనే మన కుటుంబం బాగుంటుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాలన్నారు.ప్రతి రోజు వాకింగ్, వ్యాయామం, యోగా లాంటివి చేస్తే మంచిది అన్నారు. అంతే కాకుండా పిల్లలతో పాటు పెద్దలు కూడా జంక్ ఫుడ్ తినడం మంచిది కాదన్నారు.

ఈ కార్యక్రమంలో కొండ ఆనంద్ రెడ్డి అసోసియేషన్ ప్రెసిడెంట్ రామలింగం, వైస్ ప్రెసిడెంట్ కొంపెల్ల కామేశ్వరరావు, జనరల్ సెక్రెటరీ డాక్టర్ యు మహేశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లన్న, జాయింట్ సెక్రెటరీ బెంజిమన్, ట్రెజరర్ మాజీ కార్పొరేటర్ స్రవంతి, నరేందర్, సుదర్శన్, డిడి కాలనీ ప్రభాకర్ రెడ్డి, చంద్రశేఖర్, హరి ఓం, ప్రభులింగం, దారం వీర్ సింగ్, శంకర్, గోవర్ధన్ సింగ్, లడ్డు స్వామి, కత్తి స్వామి, విజయకుమార్, రోహిణి, లక్ష్మీ, గీతా,రీనా, సింగ్, మార్క్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ రవీందర్ రాజా, ఎండి డాక్టర్ చందర్, డాక్టర్ వేద డాక్టర్ రమ్యశ్రీ, స్రవంతి, ప్రవీణ్, జుబేర్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శప్రాయుడు బాబు జగ్జీవన్ రామ్

**చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి**

**జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా నివాళు లర్పించిన కాంగ్రెస్ నాయకులు**





చేవెళ్ల జూలై 06(ప్రజా జ్యోతి): అంటరానితనం, కుల వివక్షను వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని, ఆయన జీవితం అందరికీ ఆదర్శమని చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ 38 వ వర్ధంతి సందర్భంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ఆయన విగ్రహానికి చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బాబు జగ్జీవన్ రామ్ సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాటాలు చేసిన మహనీయుడని కొనియాడారు. దేశం మొట్టమొదటి కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి దాదాపు 40 సంవత్సరాలు పైగా వివిధ శాఖలు నిర్వహించి కేంద్ర మంత్రిగా దేశ ఉప ప్రధానిగా అయన సేవలు మరువలేనివని అన్నారు. పేదరికం నిరక్షరాస్యత అధికంగా ఉన్న దళిత వర్గాల్లో చైతన్య నింపి వారి హక్కుల కోసం పోరాడిన వ్యక్తి జగ్జీవన్ రామ్ ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరు కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, చేవెళ్ల ఉపసర్పంచ్ గంగి యాదయ్య, చేవెళ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొజ్జంకి సత్యనారాయణ, కందాడ మాణిక్యం, దుర్గాప్రసాద్, పొట్ట నరసింహులు, వెంకటయ్య, ఎద్దుమూతి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# శ్యాం ప్రసాద్ ముఖర్జీ చేసిన సేవలు చిరస్మరణీయం

**చేవెళ్ల పార్లమెంట్ బిజెపి కన్వీనర్ మల్లారెడ్డి**

**అత్తాపూర్ లో ఘనంగా డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు**



**రాజేంద్రనగర్, జూలై 06 (ప్రజా జ్యోతి)** శ్యాం ప్రసాద్ ముఖర్జీ చేసిన సేవలు చిరస్మరణీయం అని చేవెళ్ల పార్లమెంట్ బిజెపి కన్వీనర్ మల్లారెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు వెంకటేష్ ఆధ్వర్యంలో ఆదివారం అత్తాపూర్ లో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకల్లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా చేవెళ్ల పార్లమెంట్ బిజెపి కన్వీనర్ మల్లారెడ్డి, అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్ లు హాజరై డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ రాజకీయ నాయకుడు న్యాయవాది విద్యావేత్త డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ 191 జులై 6న జన్మించారు. ఆయన భారతీయ జన సంఘం వ్యవస్థాపకులలో ఒకరు భారతదేశ స్వతంత్రం పోరాటం కోసం వివిధ రాజకీయ పార్టీలు కాంగ్రెస్ గొడుగు కిందికి వచ్చి పోరాటం చేశాయి కానీ స్వతంత్రం తర్వాత దేశంలో రాజకీయ శూన్యతను భర్తీ చేయడానికి కాంగ్రెస్ పార్టీ ప్రత్యయం కావాలని చర్చ దేశవ్యాప్తంగా మొదలైంది అన్నారు. సాంస్కృతిక జాతీయవాదం జాతీయ సమైక్యత రాజకీయ భావజాలం గొప్ప భారతదేశ ఆసక్తిగా చూస్తుందన్నారు. ఆయనతోనే జనసంఘ ఏర్పడడానికి దారితీసింది ఒకే దేశం ఒకే జెండా నినాదంతో అఖండ భారతావని కోసం నినదించిన భారతమాత ముద్దుబిడ్డ జన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ త్యాగాలు దేశం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాన్ని భారత ప్రధాని నరేంద్ర మోడీ 370 ఆర్టికల్ ను రద్దు చేసి పూర్తి చేశాడని అన్నారు.




ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కొమురయ్య, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సుధాకర్, అధికార ప్రతినిధి రాచూరి రాజశేఖర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ విజయకుమార్,నాయకులు నరసింహ, సిద్దేశ్వర్, జయానంద రెడ్డి, రాజు, నరేష్, జైపాల్ రెడ్డి, పుల్లారెడ్డి, అశోక్, సతీష్ ,రవీందర్ రెడ్డి, బాలకృష్ణ, విమల్ వర్మ, అమృత, శ్రీను, వినోద్, ముఖేష్ ,రాంబాబు, రాజు, ప్రవీణ్, సహదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యెన్కెపల్లి లో ఘనంగా మొహర్రం పండుగ వేడుకలు

**అసైదుల హారతి కాళ్ల గజ్జల గమ్మతి అంటూ ఆడపడుచులు గ్రామస్తులు అలవ్ అంట లో పాల్గొన్నారు**

**మొయినాబాద్ జూలై 6 (ప్రజా జ్యోతి )** మహమ్మద్ ప్రవక్త మనవడు హాజ్రత్ ఇమామాహూస్సెన్ బలిదానానికి సంస్కరణగా జరుపుకునే వేడుక మొహర్రంమని జగూర్ పేర్కొన్నారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో యెన్కెపల్లి వార్డులో బుధవారం పీర్ల పండుగను పురస్కరించుకుని మున్సిపాలిటీ ఆయా వార్డులలో







ప్రధాన కూడల్లో 9 రోజుల పాటు పీర్లను నిలిపి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మొహర్రం వేడుకలను పురస్కరించుని పేర్ల ప్రత్యేక ఊరేగింపు మధ్య అందరూ కలిసి ఆనందోత్సవాల మసీదుల్లో ప్రార్ధనలు చేసిన అనంతరం స్థానిక బావిలో నిమజ్జనం చేశారు. ఈ వేడుకల్లో ముస్లీంలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్ పాల్గోని త్యాగ,నిరతి ఆనిర్వచనీయ సహనానికి మొహర్రం ప్రతీక అని చెప్పారు. తరతరాలుగా తెలంగాణ లో గ్రామాల్లో హిందూ ముస్లీంలు కలిసి పీర్ల ఊరేగింపును నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని పేర్కొన్నారు. కులాలు, మతాలకు అతీతంగా నిర్వహించుకునే పండుగ మొహర్రంమని చెప్పారు. అదే విధంగా మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రదాన కూడల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిప పీర్లను 9 రోజుల పాటు ప్రార్ధనలు చేసి నిమజ్జనాలకు ఊరేగింపుగా బయలుదేరి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలతో పాటు యువకులు ముస్లీంలు అందరూ పాల్గొన్నారు,

# మోసపూరిత భూసేకరణకే ప్రభుత్వ ఎత్తుగడలు

**ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ**

**కోర్టులో స్టే ఆర్డర్ ఉండగా ప్లాట్లు ఎలా కేటాయిస్తారు**

**యాచారం, జులై 06 (ప్రజాజ్యోతి):** ఫార్మాసిటీ భూ సేకరణలో రైతుల భూములు కోర్టులో స్టే ఆర్డర్ ఉండగా ప్లాట్ల కేటాయింపు జాబితాలో రైతుల పేర్లు ఎలా నమోదు చేస్తారని ఈ విషయమై రైతులు అధికారులను ప్రశ్నించాలని ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ ఆదివారం తెలిపింది. ఫార్మాసిటీ భూ నిర్వాసితులకు నేడు ప్లాట్ల కేటాయింపు జరగనున్న నేపథ్యంలో విషయాన్ని రైతులంతా ఖండించాలని పేర్కొన్నారు. కోర్టులో స్టే ఆర్డర్ ఉండగా రైతుల ప్లాట్ల కేటాయింపు జాబితాను ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు.

ఫార్మాసిటీ కోసం భూములు ఇచ్చేది లేదంటూ చెప్పినా రైతుల పేర్లు కోర్టు ఆర్డర్ స్టేలో ఉండగా అవార్డులు రద్దు చేసిన కూడా రైతులను ఎలాగైనా సంతకాలు చేయించుకొని ఫార్మాసిటీ కొరకు పట్టా భూములు సేకరించాలన్న ఎత్తుగడల్ని అనుసరిస్తుందన్నారు. కంటి తుడుపు చర్యలుగా భావించి ఫార్మసిటీ ప్లాట్ల జాబితాలో రైతుల పేర్లను నమోదు చేశారని రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అసైన్మెంట్ భూములు ఉన్న రైతులు ఇందుకు సంబంధించిన అన్ని సర్టిఫికెట్లు సరిగ్గా ఉంటేనే ఫైల్స్ పై సంతకాలు చేయాలని కోరారు. భూములు స్టే ఆర్డర్లో ఉంటే ప్లాట్ల జాబితాలో ఎందుకు నమోదు చేశారోనని రైతులు అధికారుల్ని నిలదీయాలని కోరారు.

# రానున్న ఐదు సంవత్సరాలలో బీసీ సేన అదికారంలోకి రాబోతుంది కష్టపడి పనిచేసిన వారికి రాజకీయ భవిషత్తు ఉంటుంది

**జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణ**

**బీసీ సేన గ్రామ కమిటీ ఎన్నిక గ్రామ కమిటీ అధ్యక్షులుగా సత్యనారాయణ చారి**

**ఉపాధ్యక్షులుగా కురుమ శ్రీశైలం**

**రాజకీయ పార్టీలకు అతీతంగా**

**బీ సీ సేన తయారావుతుంది రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్**





**షాబాద్ జులై 6 (ప్రజా జ్యోతి)** షాబాద్ మండలం రేగడి దోసాడ గ్రామంలో బీసీ సేన గ్రామ కమిటీ ఎన్నికకు ముఖ్యఅతిథిగా జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ పాల్గొని కమిటీని ఉద్దేశించి ప్రసంగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ కృష్ణన్న గత 45 సంవత్సరాలుగా బీసీల హక్కుల సామాజిక న్యాయం విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో బీసీలు అభివృద్ధి సాధించే విధంగా అలుపెరుగని కృషి చేస్తున్నారన్నారు మండల స్థాయిలో పేద విద్యార్థులకు సంక్షేమ హాస్టల్లో గురుకుల పాఠశాలలు ఉన్నావంటే అది ఆర్ కృష్ణ అన్న కృషి వల్లనే సాధ్యమైందని అన్నారు అదే బాటలో బర్క కృష్ణన్న గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి నుంచి బీసీ సేన కమిటీలు ఏర్పాటు చేసి బీసీలు రాజ్యాధికారం దిశగా పయనించాలని అందుకే మహిళా కమిటీలను సైతం ప్రోత్సహిస్తూ మహిళలకు ప్రాధాన్యత కనిపిస్తున్నామని అన్నారు బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్ అమలు చేసి ఎన్నికలకు వెళ్లాలని అన్నారు నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో షాబాద్ మండల ఉపాధ్యక్షులు షాద్నగర్ బీసీ సేన మహిళా జక్కుల జలజ, జయ శ్రీకాంత్, స్రవంతి రాజ్, షాబాద్ యువజన విభాగ అధ్యక్షులు అజయ్ కుమార్ మధుసూదన్ బండ కుమార్ మల్లేష్ మచ్చేందర్ రాఘవేందర్ మహేందర్ విట్టల్ బీసీ సేన కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 06 (ప్రజాజ్యోతి) రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం పాలైన సంఘటన అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. అబ్దుల్లాపూర్మెట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కుంచపు శ్రీనివాస్(48) అబ్దుల్లాపూర్మెట్ మండలం పరిధిలోని ఇనాం గుడా లో కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో కుంచపు శ్రీనివాస్ తన భార్య పిల్లలతో కలిసి కీసరకు బంధువులతో కలిసి వెళ్లారు. వారి బంధువులు తిరిగి వారిని ఇనాం గుడాలోని హెచ్ పి పెట్రోల్ బంకు వద్ద దించి వెళ్లారు. వారు ఇంటికి చేరుకునే క్రమంలో రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని లారీ కంటైనర్ వారిని ఢీ కొట్టి వెళ్ళిపోయింది. దీంతో కొంచెం శ్రీనివాస్ మృతి చెందగా, అతని భార్య కొంచెపు లక్ష్మికి తీవ్ర గాయాలయ్యాయి. కొంచెపు శ్రీనివాసును పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. గాయాల పాలైన లక్ష్మిని చికిత్స నిమిత్తం మనోజ్ఞ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు అబ్దుల్లాపూర్మెట్ పోలీసులు తెలిపారు.

# ఘనంగా డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ 95వ జయంతి



ఎల్బీనగర్ జూలై 06 ప్రజా జ్యోతి ప్రతినిధి అల్కాపురి లోని భారతీయ కళా సమితి ఆధ్వర్యంలో వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పద్మ విభూషణ్ డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ గారి 95వ జయంతి ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ ఆయాచితం శ్రీధర్ తెలంగాణ గ్రంధాలయ పరిషత్ వారు పాల్గొనడం జరిగింది సభ అధ్యక్షులుగా ఈ మని కృష్ణ మాట్లాడుతూ గాన గాంధర్వులు మంగళంపల్లి బాలమురళీకృష్ణ గారు జయంతి ఘనంగా నిర్వహించుకున్నాము వారు మన మధ్యన లేకపోవడం చాలా బాధాకరమని ఈ సందర్భంగా అన్నారు వారు ఆలపించిన పాటలు ఎప్పటికీ చిరస్మరణీయమని అమోఘమని ప్రతి ఒక్క సంగీత ప్రియుల మనసులో నిలిచిపోయే విధంగా ఉంటాయని ఈ సందర్భంగా అన్నారు అనంతరం కూచిపూడి నృత్య ప్రదర్శన మరియు గాత్ర యుగం శ్రీ ఉదయ్ కుమార్ చక్కటి ఘనామృతంతో మంగళంపల్లి బాల మురళీకృష్ణ పాటలను వినిపించడం జరిగింది కుమారి హాసంతి లహరి బాల సాహితీ బాల అనంతకృష్ణ జనార్ధన్ వైలెన్ తబలా కారులు పాల్గొనడం జరిగింది

# తాండూరు లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా శరణు బసప్ప

## లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తారిస్తా

## నూతన అధ్యక్షుడిగా తనపై మరింత బాధ్యత పెరిగింది

## నూతన అధ్యక్షుడు గా ప్రమాణం చేసిన శరణు బసప్ప






తాండూర్ జూలై 6 ప్రజా జ్యోతి :- తాండూర్ లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడుగా శరణు బసప్ప ఎన్నికయ్యారు. ఇదివరకు లయన్స్ క్లబ్ సభ్యునిగా కొనసాగుతూ తాండూరు ఫోటో,విడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా గత 10సంవత్సరాల పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో తన తల్లిదండ్రుల ఆశీర్వాదంతో పాటు లయన్స్ క్లబ్ కు సభ్యునిగా పరిచయం చేసి ఈ రోజు నూతన అధ్యక్షునిగా మీ ముందు నిలబడటానికి కారణమైన స్వర్గీయ కోట్రిక వెంకటయ్య నాకు ఆదర్శనీయుడని చెప్పారు. ఆ మహానియుని ఆసిస్సులతో నె ఇంతటి స్థాయికి రాగలిగానని చెప్పారు. తాండూరు లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా మీ అందరి సహకారంతో నూతన అధ్యక్షుడిగా ఎంపిక చేసి తనకు మరింత బాధ్యత పెంచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదివరకు తాండూరులో కూడా కంటి చికిత్సలు, ఉచిత హెల్త్ క్యాంపులు, అలాగే ప్రభుత్వ పాఠశాలలకు ఫర్నిచర్స్, విద్యార్థులకు పుస్తకాలు,బ్యాగులు లాంటి సేవ కార్యక్రమాలు ఎన్నో చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఇక ముందు కూడా మీ అందరి సూచ నలు, సలహాలు సహకారంతో మరిన్ని సేవ కార్యక్ర మాలు చేపట్టి తాండూరు లయన్స్ క్లబ్ సేవలు అందరికీ ఆదర్శప్రాయంగా ఉండే విధంగా చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా, పిడిజి, ఇన్స్టలేషన్ ఆఫీసర్ హరినా రాయణ బట్టాడ్, విశిష్ట అతిథి తాండూరు డీఎస్పీ బాలకిష్టరెడ్డి,రీజినల్ చైర్మన్ మనోహర్ రెడ్డి, జోనల్ చైర్మన్ రాజు భయంకర్, పిడిజి ప్రతినిధి రమేష్ చంద్ర పండిత్, సల్లా దామోదర్,చంద్రశేఖర్ , ఓం ప్రకాష్ సోమని పలువురు లయన్స్ క్లబ్ ప్రతి నిధులు నూతన పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.



# నూతన మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల కమిటీ ఎన్నిక

## అధ్యక్ష ఉపాధ్యక్షులుగా నరేందర్ మహేష్



యాచారం, జూలై 06 (ప్రజాజ్యోతి): వీడియో, ఫోటోగ్రాఫర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల కమిటీ కార్యవర్గం తెలిపింది. ఆదివారం మండల కేంద్రంలో మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల నూతన కార్యవర్గ కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా నడ్డి నరేందర్, ఉపాధ్యక్షుడిగా ఆలంపల్లి మహేష్, ప్రధాన కార్యదర్శిగా ఏర్పుల శేఖర్ యాదవ్, కార్యదర్శిగా కట్టెల మధు, కోశాధికారిగా కర్రె జంగయ్య, సలహాదారులుగా సంగెం ప్రభాకర్ ఆనంద్, విజయ్, వెంకటేష్ యాదవ్, నరసింహ, నడ్డి విజయ్, లింగం యాదవ్, మల్లేష్, శివలను ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడారు.

కమిటీ అభివృద్ధికి కార్యవర్గమంతా సహకరించాలని ప్రతి ఒక్కరూ కమిటీ అభివృద్ధికి కృషి చేయాలని వారంతా కోరారు. ఫోటోగ్రాఫర్ల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఫోటో, వీడియో గ్రాఫర్లు సంఘటితంగా ఉంటూనే సమస్యల్ని సాధించుకోవాలని కోరారు. కమిటీలో సమస్య ఉత్పన్నమైతే ఒకరికొకరు స్పందించి కమిటీని ముందుకు తీసుకెళ్లాలని వారంతా పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫోటో వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

# లలిత టీం వారి ఆధ్వర్యంలో ఆషాడ మాసం సందర్భంగా చిత్తరమ్మ తల్లికి గాజుల అలంకరణ వస్త్రాలు సమర్పించిన రాధా కుమారి టీం



కుత్బుల్లాపూర్ జూలై 6(ప్రజా జ్యోతి ) కుత్బుల్లాపూర్ నియోజక వర్గంగాజుల రామారం 125 డివిజన్ పరిధిలోని రాధా కుమారి ఆధ్వర్యంలో గాజుల రామారంలో ఉన్న చిత్తారమ్మ గుడిలో లలితా సహస్రనామం నేను ముగ్గురితో సంవత్సరం నర క్రితం స్టార్ట్ చేశాను, మా టీమ్ కి లలిత సుందరకాండ పారాయణం అని పేరు పెట్టుకున్నాము ఇప్పటికి మా సభ్యులందరూ కలిసి 95 మంది అయ్యాము, ఆషాడ మాసం సందర్భంగా చిత్తారమ్మ తల్లికి గాజుల అలంకరణతో పాటు ఆషాడ మాస సారీ అని కూడా సమర్పించాము ఇంకా కోలాటం నేర్చుకుని సరదాగా అమ్మ ముందు సన్నాయిమేళంతో కోలాటం కూడా చేశాము దానికి చాలా ఆనందంగా వుంది మేము ముగ్గురితో స్టార్ట్ చేసి ఇప్పటికి 95 మందితో చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది అదేవిధంగా మా కుటుంబ సభ్యులు సహకరిస్తున్న వారికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో లలిత టీం సభ్యులం పాల్గొనడం జరిగింది

## మహానుభావుల ఆశయ సాధన కోసం

# ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**మైలార్దేవుపల్లిలో ఘనంగా డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు**

**ఆరంగర్ లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు**

**నివాళులు అర్పించిన బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి**





రాజేంద్రనగర్, జూలై 06 (ప్రజా జ్యోతి) మహానుభావుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్ర నగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని కటేదన్ బీజేపీ పార్టీ కార్యాలయంలో మైలార్దేవుపల్లి బిజెపి డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దేశ జాతీయ ఐక్యత దేశ ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడిన మహా నేత, విద్య వేత్త, ప్రఖ్యాత రాజనీతిజ్ఞుడు మరియు భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన స్వాతంత్ర సమరయోధుడు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటు పడిన సామాజిక న్యాయ సాధకుడు భారత ఉప ప్రధాని డాక్టర్. బాబు జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆరంగర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరై ఉత్సవ కమిటీ నాయకులతో కలిసి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రదేశం కోసం తమ ప్రాణాలు సైతం అర్పించిన మహానుభావుడు బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ మహానుభావుల వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర నగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేశ్ యాదవ్, నాయకులు జోగి రవి, డివిజన్ మాజీ అధ్యక్షుడు ఆడికే జనార్ధన్, బుచ్చి రెడ్డి, నరసింహ,జగన్, వెంకట్ రమణ గుప్తా, బబ్లూ,గోపాల్ నాయక్,రవి, మోహన్, రమేశ్ రెడ్డి, కుర్మయ్య, రామ రావు,శేఖర్, రాజు స్వామి, బాబు రావు, శంకర్, కిరణ్, ఉత్తమ్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు

## మద్యం మత్తులో రోడ్డు ప్రమాదాలకు కారణం కావొద్దు

**సిఐ నందీశ్వర్ రెడ్డి**

**ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు**

**వాహనాలు నడపడంలో మందు ముట్టొద్దు బండి పట్టొద్దు**




యాచారం, జులై 06 (ప్రజాజ్యోతి): మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ రోడ్ల ప్రమాదాలకు కారణమైన వారిపట్ల చట్టం కఠినమైన చర్యలు తీసుకోనుందని సిఐ నందీశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం యాచారం పోలీస్ స్టేషన్ వద్ద పోలీసులు పెద్ద ఎత్తున పలు వాహనాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. మొత్తం 13 వాహనాల్లో పలువురు మందుబాబులను గుర్తించినట్లు చెప్పారు. పోలీసులకు చిక్కిన వారిలో ఎక్కువ శాతం యువకులే ఉన్నారని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తో తమ ప్రాణాలతో పాటు ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని అన్నారు. నిబంధనలు అతిక్రమించి డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం చట్టాన్ని ఉల్లంఘించడమే అన్నారు. ఇకపై వాహనాలు నడిపే ముందు మందు ముట్టొద్దని బండి పట్టొద్దని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి చెక్ పెట్టేందుకే క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పట్టుబడిన వారంతా న్యాయస్థానంలో హాజరుకావాలని తెలిపారు.

# ఘనంగా మొహరం వేడుకలు

**హుస్సేన్ పీర్ల మసీదుకు పోటెత్తిన భక్తులు**



యాలాల్ జులై 6 ప్రజా జ్యోతి యాలాల మండల కేంద్రంలోని హసన్, హుస్సేన్ పీర్ల మసీదుకు భక్తజనం పోటెత్తింది. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. భక్తుల రాకతో మండల కేంద్రంలో సందడి నెలకొంది. భక్తులు మేళ తాళాలతో పెద్ద పీర్ల గద్ద హసన్, హుస్సేన్ పీర్ల చావడీని దర్శించుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి హాజరైన భక్తులు హసన్, హుస్సేన్ లకు గొర్రెలు, మేకలతో కందూర్లు నిర్వహించి మొక్కులు చెల్లించు కున్నారు. మరి కొందరు బెల్లం, పుట్నాలు, గోధుమలతో తయారుచేసిన మలీజా నైవేద్యాన్ని సమర్పించుకున్నారు. మాజీ కో ఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబాలు పీర్ల చావడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మహమ్మదీయ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోనె శీను ఉపాధ్యక్షులు మోయిన్ గౌరవాధ్యక్షులు మారుతి యు శేఖర్ పేరు మధుసూదన్ రెడ్డి మన్సూర్ జోగు నరసింహులు పాల్గొన్నారు

## అమెరికా వీసాలో గెహిస్ ఇమ్మిగ్రేషన్ అంతర్జాతీయ న్యాయ సేవలు



హైదరాబాద్, జూలై 06 (ప్రజా జ్యోతి) : అమెరికా కొత్త విధానాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటే సమస్యలు తలెత్తే వరకు వేచి చూడకుండా వెంటనే గెహిస్ ఇమ్మిగ్రేషన్, అంతర్జాతీయ న్యాయ సేవలను సంప్రదించాలని గెహిస్ ఇమ్మిగ్రేషన్, ఇంటర్నేషనల్ లీగల్ సర్వీసెస్ ప్రతినిధులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ సంస్థ ఉపాధి ఆధారిత వలస, కుటుంబ ఆధారిత పిటిషన్లు, ఆశ్రయం కేసులలో ప్రత్యేకత కలిగి ఉందన్నారు. గ్రీన్ కార్డ్ దరఖాస్తులు, బ్యాక్‌లాగ్ ఉపశమన వ్యూహాలు, హెచ్ వన్-బి వీసా సమ్మతి, పిటిషన్ మద్దతు, బహిష్కరణ లేదా ఆరోగ్య సంరక్షణ యాక్సెస్ సమస్యలను ఎదుర్కొంటున్న వ్యక్తులకు చట్టపరమైన ప్రాతినిధ్యం అందిస్తామన్నారు.

## పెంపుడు జంతువులకు వ్యాక్సిన్ తప్పనిసరి వేయించాలి

**వికారాబాద్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి**




వికారాబాద్ ప్రతినిధి, జూలై 06 (ప్రజా జ్యోతి): పెంపుడు జంతువులకు వ్యాక్సిన్స్ తప్పనిసరి వేయించాలని వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రపంచ జునోసిస్ డే సందర్భంగా వికారాబాద్ ఏరియా పశు వైద్యశాలలో జునోసిస్ డే ను వికారాబాద్ డిఎస్పి ముఖ్య అతిథిగా వచ్చి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంట్లో కుక్క జంతువే కాకుండా ఇంట్లో మనిషిలా అయిపోయింది అందుకని మనము మన ఇంట్లో పెంచుకునే కుక్కలను క్రమం తప్పకుండా డాక్టర్ సలహాలు తీసుకుంటూ వాటికి కావలసిన వ్యాక్సిన్లు వేసుకోవాలని సూచించారు. ఈ జునోసిస్ డే సందర్భంగా ఉచిత వ్యాక్సిన్ ఇచ్చిన ఏరియా వెటర్నరీ హాస్పిటల్ ఏడి డాక్టర్ కె. పూర్ణచంద్రరావు ని అభినందించారు.

ఆదివారం మొత్తం 36 కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ ఉచితంగా ఇచ్చారు. ఇందులో పోలీసు కుక్కలకు వ్యాక్సిన్లు వేయించారు. ఈ కార్యక్రమంలో ఏరియా వెటర్నరీ హాస్పిటల్ ఏడి పూర్ణచంద్రరావు, డాక్టర్ పరమేష్, సిబ్బంది హాజీ, అశోక్, మహేష్ జగన్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘువీరారెడ్డి పుట్టినరోజు వేడుకలు



ధారూర్ జులై 06(ప్రజా జ్యోతి) మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి రఘువీర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈసందర్భంగ పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హాజీపూర్ గ్రామంలో ఘనంగా మొహర్రం వేడుకలు

### భక్తిశ్రద్ధలతో పీర్ల ఊరేగింపు

### పాల్గొన్న మాజీ సర్పంచ్ శ్రీనివాస్



యాలాల్ జూలై 6 ప్రజా జ్యోతి మొహర్రం సందర్భంగా మండల పరిధిలో హాజీపూర్ గ్రామంలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పీర్లను గ్రామంలో ఊరేగించి ఉత్సవాలను జరుపుకోగా కులమతాలకు అతీతంగా అందరూ పాల్గొని పూజించారు. శ్రీనివాస్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ...పెద్ద ఎత్తున ఉత్సవాలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామన్నారు. ఈసారి కూడా పెద్ద ఎత్తున నిర్వహించమన్నారు. భక్తిశ్రద్ధలతో పీర్ల ఊరేగింపు నిర్వహించడం జరిగిందన్నారు. రాత్రంతా మొహర్రం వేడుకలను ఘనంగా జరుపుకున్నామన్నారు. మసీదులలో ప్రత్యేకంగా అలంకరించిన పీర్లకు భక్తులు పూలు, దట్టీలు సమర్పించారన్నారు. రాత్రివేళ మహిళల ఆటపాటలతో బొడ్డెమ్మలతో సంప్రదాయ నృత్యాలు చేశారన్నారు. హిందువులు, ముస్లింలు కలిసికట్టుగా పీర్ల ఎదుట దప్పుల చప్పుడులతో ఆడిపాడిన అలయ్ బలయ్ కార్యక్రమం భక్తులను ఆకర్షణగా నిలిచిందన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి.



మోమిన్ పేట్ జూలై 6 ప్రజా జ్యోతి మోమిన్ పేట్ మండల అధ్యక్షుడు ఉద్దాల జైపాల్అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని వెంటనే శిక్షించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఉద్దాల జైపాల్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో రైల్వే స్టేషన్ ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలి అని ఎమ్మార్పీఎస్ మో మిన్ పేట్ మండల అధ్యక్షుడు ఉద్దాల జైపాల్ అన్నారు

## గ్యాస్ రాయితీ జమ కాదేంటి...?



ధారూర్ జూలై 06(ప్రజా జ్యోతి) కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ఫలాలు చాలామందికి అందడం లేదు. గృహజ్యోతి పథకంలో భాగంగా రూ.500కే వంట గ్యాస్ సరఫరా చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారికి రాయితీ డబ్బులు తమ ఖాతాల్లో జమకావడం లేదని దీనితో ప్రజలు గ్యాస్ ఏజెన్సీల చుట్టూ బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు.వాస్తవానికి గ్యాస్ సిలిండర్ తీసుకున్న తర్వాత వారం పది రోజుల్లో లబ్ధిదారుల ఖాతాల్లో రాయితీ డబ్బు లు జామకావాల్సి ఉండగా మండలంలోని 32 గ్రామ పంచాయతీల ప్రజలు రూ.500 గ్యాస్ సబ్సిడీ సిలిండర్ కోసం ఎదురుచూస్తున్నారు.ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తులు ఇచ్చామని వెంటనే సంబంధిత అధికారులు స్పందించి అర్హత కలిగిన వారికి రాయితీ డబ్బులు తమ ఖాతాల్లో వచ్చేలా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అలాగే గ్యాస్ ఏజెన్సీ వారు గ్యాస్ బుక్ అన్వర్యా కారణాల వల్ల పోతే ప్రోసీడింగ్ ఉన్న నూతన బుక్కులు ఇవ్వడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## తూంకుంట విజన్ హై స్కూల్

# అక్రమ భవన నిర్మాణం

### ఓ వైపు విద్యార్థులకు బోధన... మరోవైపు భవన నిర్మాణం పనులు

### టౌన్ ప్లానింగ్ నిబంధనలకు తూట్లు

### అనుమతులు ఒకలా... నిర్మాణాలు మరోలా...

### అధికారుల తీరుపై వెల్లువెత్తుతున్న విమర్శలు






శామీర్ పేట్, జూలై 06,(ప్రజాజ్యోతి) తూంకుంట పురపాలక సంఘం పరిధిలో అక్రమ నిర్మాణాల విషయంలో సంబంధిత శాఖ అధికారులకు కాసుల కురిపిసున్నాయి. నిబంధనల మేరకు సెట్ బ్యాక్, పార్కింగ్ లైసెన్సు సర్వేయర్ ఇచ్చిన ప్లాన్ ప్రకారమే నిర్మాణం జరగాలి. అది కూడ జీ ప్లస్ టూ వరకే నిర్మించుకోవాలి. అయితే సంబంధిత పాఠశాల భవన నిర్మాణంలో నిబంధనలకు పాతరేసి అక్రమాల మేడలు లేపుతున్న సంబంధిత అధికారులు మామూ'ళ్ళ'లుగా తీసుకుంటున్నారు. ఇప్పటికే తూంకుంట పురపాలక సంఘం అక్రమ కట్టడాలకు నిలయంగా మారిందనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. తూంకుంట పురపాలక సంఘం అవినీతి అక్రమాలకు అడ్డాగా మారిందన్న ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. కొత్తగా నిర్మించిన ఇళ్ళకు నంబర్లు ఇచ్చేందుకు భారీగా వసూళ్లకు పాల్పడుతున్నరనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముడుపులు తీసుకోవడంతోనే అనుమతులు రెండు అంతస్తులు తీసుకోని భారీ ఎత్తున నిర్మిస్తున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. ఈ మధ్య కాలంలో బహుళ అంతస్తుల నిర్మాణాలకు అంతు లేకుండాపోతుందని చెప్పవచ్చు. ఇళ్ల నిర్మాణాలతో పాటు వ్యాపార సంస్థలు అనుమతి ఇచ్చిన దానికంటే ఎక్కువగా నిర్మిస్తున్నారు. భవన నిర్మాణాలను పర్యవేక్షించాల్సిన అధికారులు యజమానులు ఇచ్చే కాసులకు ఆశపడి అక్రమ నిర్మాణాల వైపు కన్నెత్తి చూడడం లేదు. కొందరు వ్యక్తులు తమ పలుకుబడిని ఉపయోగించుకోని ఉన్నత స్థాయి నాయకులు, ప్రజా ప్రతినిధులతో సిఫార్స్ చేయించుకోని ఇష్టారీతిగా బహుళ అంతస్తులు యదేచ్ఛగా నిర్మిస్తున్నారు. బహుళ అంతస్తుల నిర్మాణాలు అధికారుల కళ్ళ ముందే చాలానే కొనసాగుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారని ప్రజలు విమర్శిస్తున్నారు. తూంకుంట పురపాలక సంఘం నూతన కమీషనర్ గా కొత్తగా బాధ్యతలు చేపట్టిన జ్యోతి అక్రమ నిర్మాణాలు, విజన్ హై స్కూల్ అక్రమ నిర్మాణం విషయంలో ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాల్సిందే...!

**నిర్మాణం విషయం టౌన్ ప్లానింగ్ అధికారికి సమాచారం అందజేస్తా- కమిషనర్ జ్యోతి**

విజన్ హై స్కూల్ భవనంపై చేపడుతున్న నిర్మాణం విషయంలో అనుమతులు లేకుంటే చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారికి తెలియజేస్తాం.

**సోమవారం రండి వివరాలు తెలుపుతాను-టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ శ్రీధర్**

నేను నాలుగు మున్సిపాలిటీలకు ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న. తూంకుంటకు వచ్చి కేవలం నెల రోజులు మాత్రమే అయితుంది. మీరు సోమవారం వస్తే ఆ పాఠశాల భవనానికి అనుమతి ఉందా లేదా చూసి చెప్తాను.

## ఉల్లి సాగు రైతులకు ఎకరాకు రూ.8 వేల ఆర్థిక సహాయం

### నిల్వ గోదాం నిర్మాణానికి రూ.1.25 లక్షలు సబ్సిడీ

### జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సత్తార్



వికారాబాద్ ప్రతినిధి జూలై 06(ప్రజా జ్యోతి): జిల్లాలో ఉల్లి పంట సాగు చేస్తున్న రైతులకు ఉద్యానవన శాఖ ద్వారా ఎకరాకు ఎనిమిది వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించబడుతుందని జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి ఎం ఏ సత్తార్ తెలిపారు. అదేవిధంగా ఉల్లి నిల్వ గోదాములపై అదనపు సబ్సిడీ అందివ్వడం జరుగుతుందన్నారు. ఉల్లి ఉత్పత్తికి తోడుగా నిల్వ గోదాముల నిర్మాణం కోసం 25 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో యూనిట్కు రూ.1.25 లక్షల సబ్సిడీ (50శాతము) అందించబడుతోందని తెలిపారు. ఈ పథకాన్ని పొందాలనుకునే రైతులు పంట వేసిన వెంటనే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద తమ పంట వివరాలను నమోదు చేయించుకొన్న అనంతరం ఆ వివరాలు ఆన్లైన్లో నమోదు చేసిన పిమ్మటే సబ్సిడీ వర్తింపజేయబడుతుందన్నారు.

ఈ సబ్సిడీ ఒక రైతుకు కనీసం 1 ఎకరం నుంచి గరిష్ఠంగా 5 ఎకరాల వరకే వర్తిస్తుందని తెలిపారు. రైతులు పట్టాదారు పాస్బుక్ ప్రతిలిపి, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు %-% 2 తో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని రైతులందరూ తప్పకుండా వినియోగించుకోవాలని, ఈ వారంలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## బస్టాండ్‌లో వరుస దొంగతనాలు చేస్తున్న మహిళ

### అదుపులోకి తీసుకున్న పరిగి పోలీసులు




పరిగి, జూలై 06 (ప్రజాజ్యోతి) : పరిగి బస్టాండ్ లో వరుస దొంగతనాలు జరుగుతున్న విషయంలో పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ దృష్టి సారించి నిందితులను వెంటనే అదుపులోకి తగిన తీసుకుంటున్నామని అన్నారు. పరిగి బస్టాండ్ జులై 5 న సాయంత్రం ఐదున్నర గంటల సమయంలో ఒక వృద్ధ మహిళ బస్సు ఎక్కుతు వుండగా గుర్తుతెలియని దొంగలు వృద్ధ మహిళ మెడలో ఉన్న బంగారు పత్తీలు నల్లపూసలు కలిగిన పుస్తెలతాడును దొంగలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ దర్యాప్తులో భాగంగా బస్టాండ్ లోని సీసీ కెమెరాలు తనిఖీ చేసి నిందితురాలైన కావాలి అనంతమ్మ అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఎస్ ఐ సంతోష్ కుమార్ తెలిపారు. నిందితురాలు దగ్గర నుండి 16 బంగారు పత్తీల తోపాటు ఒక పుస్తె ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని అన్నారు. దొంగతనం జరిగిన 24 గంటల లోపే కేసు నమోదు చేసి ఎస్ఐ దర్యాప్తు చేసి దొంగను పట్టుకొని రికవరీ చేసి, నిదితురాలను రిమాండ్ గురించి కోర్టుకు తరలించడం జరిగిందని తెలిపారు. గత ఏప్రిల్ నెలలో కొడంగల్ బస్టాండ్ నందు దొంగతనాలు చేసి పట్టుబడి జైల్లో ఉండి బేయిలు మీద బయటికి వచ్చి మళ్ళీ దొంగతనాలు చేయడం జరిగిందని, అలాగే గతంలో కూడా పరిగి బస్టాండ్ లో దొంగతనం చేసినట్లుగా అంగీకరించినట్లు ఎస్ఐ తెలిపారు. నిందితురాలిపై క్రిమినల్ హిస్టరీ షీట్ ఓపెన్ చేసి నిత్యం ఈమె పై నిఘా ఉంచే విధంగా చూస్తామని ఎస్ఐ తెలియజేశారు.